@netifocusnews @focustv www.netifocusnews.com

TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || బుధవారం 20, డిసెంబర్ 2023 || పేజీలు: 04

# మేడారం జాతరకు జాతీయ హెూదా దక్కేనా?




ములుగు (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 19:

**మేడారం జాతరకు** జాతీయ పండుగ హెూదా కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం గత కొన్నేళ్లగా కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోలేదు. ఈసారి ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు ఉత్సవా లు నిర్వహించనున్నారు. 2020లో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి అర్జున్ ముండా మేడారం జాతరను సందర్శిం చారు. మేడారం జాతరను జాతీయ పండుగగా ప్రకటించాలని మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ స్వయంగా అభ్యర్థించారు. ఇది జాతీయ అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించడంలో సహాయపడింది. 1998లో జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించారని కేంద్ర మంత్రికి సమాచారం అందించారు. ఈ అంశంపై చర్చించి తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని ముండా తెలంగాణ ప్రభుత్వానికి హామీ ఇచ్చారు. మేడారం జాతర ములుగు జిల్లాలోని తాడ్వాయి అడవులలో రెండేళ్లకోసారి జరుపుకునే పండుగ. ఇది దేశంలోనే అతిపెద్ద గిరిజన పండుగ మరియు వివిధ రాష్ట్రాల నుండి లక్షలాది మంది గిరిజనులను ఆకర్షిస్తుంది. ఉత్సవాల సమయంలో ఆర్థిక సహాయం కోసం మేడారం జాతీయ పండుగ హెూదాపై కేంద్రం నుండి ఎటువంటి ప్రకటన రాలేదని గిరిజన సంక్షేమ శాఖ సీనియర్ అధికారి తెలిపారు.





## డిజిపిగా రవిగుప్తా కొనసాగింపు

- రాష్ట్రంలో 20మందిఐపిఎస్‌ల బదిలీలు
- రోడ్‌సేఫ్టీ అథారిటీ ఛైర్మన్‌గా అంజనీకుమార్
- హోంగార్డు ఐజిగా స్టీఫెన్ రవీంద్ర
- జైళ్లశాఖ ఐజిగా సౌమ్యామిశ్రా


నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్19:

**రాష్ట్రంలో 20 మంది** ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర డీజీపీగా రవిగుప్తాకు పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించింది. రోడ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్‌గా మాజీ డిజిపి అంజనీకుమార్‌ను నియమించింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా రాజీవ్ రతన్‌ను నియమించింది. ఎన్నికల ఫలితాల సమయంలో ఇసి ఆదేశాల మేరకు నియమితులైన రవిగుప్తాను కొనసాగించాలని రేవంత్ మిగతా 2లో..

# మళ్లీ కోవిడ్ కలకలం

## కొత్తవేరియంట్‌తో కేంద్రం అలర్ట్

- హెచ్చరికలతో అప్రమత్తం అయిన ప్రభుత్వాలు
- మాస్కులు ధరించడం మంచిదని సూచనలు





నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్19:

మరోమారు కోవిడ్ కలకలం రేపుతోంది. పెరుగు తున్న కేఉలతో భయం వెన్నాడుతోంది. కోవిడ్ విష యంలో రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సూచనలు, హెచ్చరికలు చేసింది. జెఎన్-1 వేరి యంట్ వెలుగు చూడటంతో కేంద్రం అప్రమత్త మైంది. కొవిడ్ లక్షణాలు ఉంటే ఆర్‌టిపిసిఆర్ టెస్టులు చేయాలని ఆదేశించింది. పాజిటివ్ శాంపి ళ్లను జీనోమ్ సీక్వెన్సింగ్‌కు పంపాలని ఆదేశిం చింది. అన్ని రాష్ట్రాలు జిల్లాల్లో పరిస్థితిని సమీ క్షించాలని ఆదేశించింది. భారత్ సహా 38 దేశాల్లో జెఎన్-1 వేరియంట్ ఉందని కేంద్రం పేర్కొంది. అధికారులు అప్రమత్తంగా ఉంటూ కొత్త కేసులపై నిఘా ఉంచాలని తెలిపింది. కేరళ లాంటి రాష్ట్రాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయని అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచించింది. సంక్రాంతి పం డుగతో పాటు రాష్ట్రాలలో ఫెస్టివల్ సీజన్ ఉండ డంతో వైరస్ విజృంభించకుండా తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఆసియా దేశాల్లో వేగంగా వ్యాప్తి చెందుతున్న జేఎన్1 వేరియంట్ కేసు కేరళలో ఇటీవల గుర్తిం చారు. అయితే పొరుగు దేశాలలో వేగంగా కోవిడ్ వ్యాప్తితో పాటు దేశంలోనూ యాక్టివ్ కేసులు పెరగ డంతో కేంద్ర ప్రభుత్వం అలర్ట్ చేసింది. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కొత్త సబ్ వేరియంట్ ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్న కేంద్రం సూచనలతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సూచన మేరకు వైద్య శాఖ అప్రమత్తంగా ఉంటూనే, అన్నిరకాలుగా సంసిద్ధంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మిగతా 2లో..

## న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు

- కొత్త సంవత్సర వేడుకలు
- డ్రగ్స్ సరఫరాలపై పోలీసుల దృష్టి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, డిసెంబర్19:

**కొత్త సంవత్సర** వేడుకల్లో భాగంగా నగరంలో డ్రగ్స్ సరఫరాపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎక్కడిక్కడ తనిఖీలు నిర్వహిస్తూ డ్రగ్స్ సరఫరాను అడ్డుకునేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే పలుచోట్ల భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. తాజాగా నగరంలో టీఎస్ఎన్ఏబీ ఆకస్మిక తనిఖీలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్‌లో ఏపీకి చెందిన భీమవరం, నెల్లూరు డ్రగ్స్ ముఠాలను అదుపులోకి తీసుకున్నారు. మిగతా 2లో..





## చైనాలో తీవ్ర భూకంపం

- భూకంప ధాటికి 116మంది మృతి
- కొనసాగుతున్న సహాయక చర్యలు

నేటి ఫోకస్ న్యూస్, బీజింగ్-డిసెంబర్19:

**చైనాలో సంభవించిన భారీ** భూకంపం ధాటికి సుమారు 116 మంది మరణించగా, 500 మందికి పైగా గాయపడనట్లు స్థానిక మీడియా తెలిపింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అక్కడి కాలమానం ప్రకారం సోమవారం అర్ధరాత్రి దాటాక భూకంపం సంభవించినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. చైనాలోని వాయువ్య ప్రాంతమైన గన్సుకి పది కిలోమీటర్ల లోతులో 6.2 తీవ్రతతో ప్రకంపనలు వచ్చినట్లు చైనా భూకంప నెట్‌వర్క్ కేంద్రం తెలిపింది. చైనా రాజధాని బీజింగ్‌కు నైరుతి దిశలో 1,300 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం పేర్కొంది. అర్థరాత్రి తర్వాత మంగళవారం ఉదయం పది గంటల మిగతా 2లో..

## తెలంగాణ పరిస్థితి కూడా ఇంతేనా?

హామీలు గుప్పించి మోసం చేస్తారా
కర్నాటక సిఎం వ్యాఖ్యలపై కెటిఆర్ ట్వీట్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్19:

**కాంగ్రెస్ ప్రభుత్వంపై** బీఆర్ఎస్ యుద్ధానికి దిగుతోంది. ఇచ్చిన హామీలు అమలు చేయాలంటూ బీఆర్ఎస్ నేతలు పట్టుబడుతున్నారు. రాష్ట్రంలో అప్పులు ఉన్నాయంటూ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సాకులు చెబుతున్నారంటూ గులాబీ నేతలు ఇప్పటికే విరుచుకుపడుతున్నారు. ఇప్పుడు తాజాగా మిగతా 2లో..





## ఢిల్లీలో బిజీబిజీగా సిఎం రేవంత్

-అధికారిక నివాసం పరిశీలన
- ఉమ్మడి ఎపి భవన్ విభజనపై సమీక్ష

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-డిసెంబర్19:

**తెలంగాణ** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి ఢిల్లీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఢిల్లీలో సీఎం రేవంత్ షెడ్యూల్ మిగతా 2లో..



# మధిర ఎస్టి బాలికల వసతి గృహమునకు ఇన్వర్టర్ వితరణ

**కృతజ్ఞతలు తెలియజేసిన ఎస్టీ బాలికల వసతి వార్డెన్ అరుణ**

**నేటి ఫోకస్ న్యూస్,డిసెంబర్ 19,మధిర,మాగి ముఖేష్,ప్రతినిధి:** మధిర ప్రముఖవ్యాపారవేత్త పుల్లఖండం సత్యనారాయణమూర్తి హరిజనవాడ లో ఉన్నటువంటి ఎస్టి బాలికల వసతి గృహమునకు ఇన్వర్టర్ బహుమతిగా ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎండిఓ మాధవరపు నాగేశ్వరావు మరియు వారి కుమారులు అశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ కాజా అరుణ కృతజ్ఞతలు తెలియజేసినారు.

# రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణికి డైలీవెజ్ వర్కర్స్ కార్మికుల సమస్యలపై వినతి పత్రం

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి (ఆర్ భరత్)**

ఆత్మ జ్యోతి రావు పూలే ప్రజా భవన్ లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ డెలివేజ్ వర్కర్స్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీ మధు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజావాణి కి డైలీ వేజ్ వర్కర్ల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగినది. వారికి ఉన్న సమస్యలను గత ప్రభుత్వము విస్మరించిందని దానిని కాంగ్రెస్ ప్రభుత్వము గుర్తించి మా సమస్యలను పరిష్కరించాలని తెలియజేయడం జరిగినది గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వర్కర్లను పర్మెంటు చేయాలి లేదా టైం స్కేలు చేయాలని అదేవిధంగా పెండింగ్ లో ఉన్న వేతనాలను చెల్లించాలని తెలియజేశారు. అదేవిధంగా డైలీ వేర్ వర్కర్లను గత ప్రభుత్వము ఔట్సోర్సింగ్ చేయాలని ఆలోచన ఈ ప్రభుత్వము విరమించాలని తెలియజేస్తూ అదేవిధంగా కనీస వేతనము 26 వేలు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఒకే హోదా ఒకే వేతనము అమలు చేయాలని కోరడం జరిగినది దానితోపాటు లాక్ డౌన్ కాలంలో14 నెలల వేతనాలు చెల్లించి నా సమస్యలు పరిష్కరించాలని కోరడమైనది.అదేవిధంగా అన్ని జిల్లాల్లో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య గుణంగా సరిపోయే బడ్జెట్ కేటాయించాలని ప్రతినెల వేతనాలు చెల్లించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరడమైనది. అదేవిధంగా నెలలో వేతనాలతో కూడిన మూడు రోజుల సెలవు ఇవ్వాలని కోరడమైనది దానితోపాటు 12 నెలల జీతం ఇచ్చే విధంగా జాబ్ చాటు తయారు చేయాలని మరియు ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలని దానితోపాటు పోస్టల్ శాఖలో ఉన్నటువంటి 10 లక్షల బీమను ప్రతి డైలీ వేజ్ వర్కర్ కార్మికునికి వర్తింప చేసే విధంగా గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 350 బీమా చేయాలని కోరడమైనది రాష్ట్ర నాయకులు ముత్యాలు టేకర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పాలెంలో రైతు సదస్సు

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 19**

తేదీ 21.12.2023 గురువారం రోజున ఉదయం 10:00 గంటలకు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పాలెం ఆడిటోరియంలో రైతు సదస్సు నిర్వహించడం జరుగుతుంది సహాయ పరిశోధన సంచాలకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాసంగి వేరుశనగ, వరి మరియు మొక్కజొన్న పంటలపై అవగాహన కార్యక్రమం మరియు వ్యవసాయానికి సంబంధించిన అంశాలపై రైతులు - శాస్త్రవేత్తలకు చర్చా కార్యక్రమం కలదు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొనుచున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.

# కాళేశ్వరంపై సిబిఐ విచారణ చేయాలి

హైదరాబాద్,డిసెంబర్19: కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై సిబిఐ విచారణ జరపాలని బీజేపీ నేత రఘునందనరావు డిమాండ్ చేశారు. గతంలో దీనిని పరిశీలించి సిబిఐ విచారణ చేయిస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. కాళేశ్వరంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని కాగ్ నివేదిక అడిగిందని.. మార్చ్ 2023లోనే కాగ్ లేఖ పంపిందని బీజేపీ నేత రఘునందనరావు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తమ బండారం ఎక్కడ బయట పడుతుందో అని భయపడి దీన్ని రాష్ట్ర ప్రభుత్వం దాచి పెట్టిందన్నారు. కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరు పట్ల తమకు అనుమానాలున్నాయన్నారు. దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కాం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిందన్నారు. రేవంత్ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సీబీఐ ఎంక్వైరీ చేయాలని అమిత్ షాకు లేఖ రాశారని.. ఇప్పుడెందుకు కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణకు రేవంత్ లేఖ రాయట్లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ కాదని.. అది ప్రాజెక్టులో చిన్న భాగమే అని అన్నారు. కాళేశ్వరం పక్కన పెట్టేసి మెడిగడ్డ వరకే చర్చ సాగుతోందన్నారు. ప్రాజెక్ట్ కృంగినప్పుడు మేడిగడ్డ సందర్శనకు వెళ్లిన రాహూల్ గాంధీ కాళేశ్వరం సొమ్మును రికవరీ చేసి .. ప్రజల ఖాతాలో వేస్తామని చెప్పిన మాటేమిటని ప్రశ్నించారు. స్కాం వెనకాల మేఘ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఉందని ఆరోపించారు. ఎల్ అండ్ టీ వరకే కాళేశ్వరం స్కాం పరిమితం చేయాలని చూస్తున్నారన్నారు.

# పార్లమెంటులో కొనసాగిన బహిష్కరణల పర్వం

**- తాజాగా మరో 49మంది ఎంపిలపై వేటు**

**- 141కు చేరిన బహిష్కృత ఎంపిల సంఖ్య**

**న్యూఢిల్లీ, డిసెంబర్19:** పార్లమెంట్‌లో బహిష్కరణల పర్వం కొనసాగింది. మంగళవారం మరికొంతమంది ఎంపీలు సస్పెండ్ అయ్యారు. మరోవైపు పార్లమెంట్‌లో విపక్షాల నిరసనలతో గందరగోళం నెలకొంది. ఈ నెల 13న లోక్ సభలో ఆగంతుకుల చొరబాటుకు సంబంధించి భద్రతా వైఫల్యంపై హోం మంత్రి ప్రకటన చేయాలంటూ విపక్ష ఎంపీలు పట్టుబడుతున్నారు. ఈ క్రమంలో ప్రతిపక్ష ఎంపీలపై సస్పెన్షన్ల పర్వం కొనసాగుతోంది. మంగళవారం మరో 49 మంది ఎంపీలపై వేటు పడింది. సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నారని స్పీకర్ విపక్ష ఎంపీలపై వేటు వేశారు. ఈ మేరకు సభాపతి ఆదేశాలు ధిక్కరించిన సభ్యుల సస్పెన్షన్ కు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మూజువాణీ ఓటుతో లోక్‌సభ ఆమోదించింది. అనంతరం స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించారు. ఎంపీలు సుప్రియా సూలే, ఫరూఖ్ అబ్దుల్లా, శశిథరూర్, మనీశ్ తివారీ, కార్తి చిదంబరం, డింపుల్ యాదవ్, డానిష్ అలీ సస్పెండైన వారిలో ఉన్నారు. ఈ సమావేశాల మొత్తానికి వారిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ తెలిపారు. విపక్షాల ఆందోళన నేపథ్యంలో మంగళవారం కూడా ఉభయ సభలు స్తంభించాయి. లోక్ సభలో భద్రతా వైఫల్యం ఘటనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని, విపక్ష ఎంపీలపై సస్పెన్షన్ సైతం ఎత్తేయాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. స్పీకర్ వెల్ లోకి వెళ్లి మరీ నినాదాలు చేశారు. దీంతో ఉభయసభలు వాయిదా పడ్డాయి. అటు, సస్పెన్షన్ కు గురైన ఎంపీలు అడిగిన 27 ప్రశ్నలను లోక్ సభ ప్రశ్నల జాబితా నుంచి తొలగించారు. కాగా, లోక్ సభలో గత వారం 13 మందిని, సోమవారం మరో 33 మందిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. తాజా సంఖ్యతో కలిపి ఇప్పటి వరకూ లోక్ సభలో 95 మంది ఎంపీలపై వేటు పడింది. అటు, రాజ్యసభలోనూ ఇప్పటివరకూ 46 మంది సస్పెండ్ అయ్యారు. దీంతో ఈ శీతాకాల సమావేశాల్లో మొత్తం 141 మంది విపక్ష ఎంపీలపై వేటు పడినట్లైంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ నెల 22 శుక్రవారంతో ముగియనున్నాయి. దీంతో బహిష్కృత ఎంపిలు పార్లమెంట్ బయట ధర్నా నిర్వహించారు.

## మళ్లీ కోవిడ్

# కలకలం

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా కేరళ రాష్ట్రంలో డిసెంబర్ 8న కోవిడ్ కొత్త సబ్ వేరియంట్ జేఎన్.1 కేసు గుర్తించారు. మరోవైపు పలు రాష్ట్రాల నుంచి అయ్యప్ప భక్తులు శబరిమలకు వెళ్లే సమయం ఇది కావడంతో మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచించింది. శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి దామోదర రాజనర్సిహ సూచించారు. రాబోయే రోజులు పండుగల సీజన్ కావడంతో ప్రజలు శ్వాసకోశ పరిశుభ్రతను పాటించాలని, అవసరమైన మేరకు మాస్కులను ధరించాలని సూచించారు. వృద్ధులు, శ్వాసకోస సంబంధిత సమస్య ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. అవసరమైన ప్రజారోగ్య చర్యలు, ఇతర ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి ఆదేశించారు. కొవిడ్‌ను ఎదుర్కొనేందుకు తెలంగాణ యంత్రాంగం పూర్తిగా



సిద్ధంగా ఉందన్నారు. తగినన్ని కోవిడ్19 వ్యాధి నిర్ధారణ పరీక్షలకు కావాల్సిన కిట్స్, చికిత్సకు అవసరమైన మందులు ఆక్సిజన్ అందుబాటులో ఉన్నాయని మంత్రి దామోదర రాజనర్సింహ వివరించారు. కేంద్రం సూచనలతో రాష్ట్ర ప్రజలు ఆందోళన చెందవద్దని, చలికాలం సమస్యలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, సమస్యలు తలెత్తం సహజమేనన్నారు. అయితే కరోనా కేసులు వ్యాప్తి చెందుతున్నందున పరిశుభ్రత పాటిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రజలకు మంత్రి సూచించారు. రోనా కొత్త సబ్ వేరియంట్ లక్షణాల్లో జ్వరం, గొంతు నొప్పి, తలనొప్పి. ఇప్పటి వరకూ ఈ వైరస్ సోకిన వాళ్లలో ఈ లక్షణాలు కనిపించాయి. కొందరిలో శ్వాస సంబంధిత సమస్యలు వచ్చాయి. నాలుగైదు రోజుల పాటు ఈ లక్షణాలు కనిపిస్తాయి. రద్దీగా ఉన్న చోటుకు వెళ్తే మాస్కులు ధరించడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. మిగతా వైరల్ ఇన్‌ఫెక్షన్లలోనూ ఇవే లక్షణాలు కనిపిస్తున్నాయి. కొత్త వేవ్ వచ్చేస్తోందని భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. పరిశుభ్రత పాటించడం, సోషల్ డిస్టెన్సింగ్, మాస్కులు ధరించడం లాంటి జాగ్రత్తలతో కరోనా కేసులకు చెక్ పెట్టవచ్చునని వైద్యులు అంటున్నారు. శ్వాస సంబంధిత సమస్య అధికమైతే కోవిడ్ టెస్టులు చేపించడం బెటర్. గొంతు నొప్పి మొదలైనట్లుగా ఉంటే గోరువెచ్చని నీటిని తాగాలని, వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు.

## తెలంగాణ పరిస్థితి కూడా

# ఇంతేనా?

(మొదటి పేజీ తరువాయి..)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్. రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. 'ఎన్నికల హామీల అమలుకు డబ్బు లేదని కర్ణాటక సీఎం అన్నారు. ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి గెలిచిన తెలంగాణలో కూడా భవిష్యత్తులో ఇదే జరుగుతుందా? విపరీతమైన ప్రకటనలు హామీలు ఇచ్చేముందు మీకు కనీసం ఆర్థిక పరిస్థితిపై పరిశోధన ప్రణాళిక ఉండదా? అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. ఎన్నికల ప్రచారంలో చెప్పినంత మాత్రాన ఫ్రీగా ఇవ్వాలా అని కర్నాటక సీఎం సిద్ధరామయ్య అసెంబ్లీలో పేర్కొన్న వీడియోను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఇవాళ రీట్వీట్ చేశారు. ఎన్నికల హామీలు నెరవేర్చేందుకు డబ్బులు లేవని కర్నాటక సీఎం అసెంబ్లీ వేదికగా తేల్చి చెప్పారు. ఆ ప్రసంగానికి చెందిన వీడియోను ఉత్తరాంధ్ర నౌ అనే సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్టు చేశారు. ఆ పోస్టును ఎమ్మెల్యే కేటీఆర్ రీట్వీట్ చేస్తూ కొన్ని ప్రశలు లేవనెత్తారు. ఎన్నికల వాగ్దానాలను, గ్యారెంటీలను నెరవేర్చేందుకు డబ్బు లేదని కర్నాటక సీఎం అంటున్నారని కేటీఆర్ తన ఎక్స్ పోస్టులో విమర్శించారు. తెలంగాణ భవిష్యత్తు కూడా ఇలాగే ఉండబోతుందా అని కూడా ఆయన ప్రశ్నించారు. కపట వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసినట్లు ఆయన ఆరోపించారు. ఏమాత్రం పరిశోధన చేయకుండా మోసపూరిత వాగ్దానాలను ఎలా ఇస్తారని కేటీఆర్ ప్రశ్నించారు. ఎటువంటి ఎ÷-లానింగ్ లేకుండానే విపరీతమైన ప్రకటనలు ఎలా చేస్తారని ఆయన తన ఎక్స్ పోస్టులో నిలదీశారు. డబ్బు ఎక్కడి నుంచి వస్తుందని, ఎన్నికల్లో వాగ్దానం చేసింది కరెక్టే అని, కానీ అన్ని వాగ్దానాలను పూర్తి చేయలేమని కర్నాటక సీఎం సిద్ధరామయ్య అసెంబ్లీలో తెలిపారు.

## డిజిపిగా రవిగుప్తా

# కొనసాగింపు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వం నిర్ణయించింది. ఇకపోతే గతంలో సైబరాబాద్ సిపిగా పనిచేసిన స్టీఫెన్ రవీంద్రను హోంగార్డు ఐజీగా నియమించారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌డైరెక్టర్‌గా కమలాసన్ రెడ్డి,. ఐజీ పర్సనల్‌గా చంద్రశేఖర్ రెడ్డి, హెడ్ క్వార్టర్స్ జాయింట్ సీపీగా సత్యనారాయణ సీఐడీ డీజీగా రమేశ్ నాయుడు, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ రమేశ్, ఏసీబీ డైరెక్టర్‌గా ఏఆర్. శ్రీనివాస్ సెంట్రల్ జోన్ డీసీపీగా శరత్ చంద్ర, ఎస్‌బీఐ చీఫ్‌గా సుమతి నియమితులయ్యారు. ఇకపోతే కీలకమైన ఏసీబీ డీజీగా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. గతంలో ఆయన నగర పోలీస్ కమిషనర్‌గా పనిచేశారు. పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా అభిలాష్ బిస్తా, జైల్స్ డీజీగా సౌమ్య మిశ్రా,సీఐడీ చీఫ్‌గా షికా గోయల్ అలాగే సైబర్ సెక్యూరిటీ అడిషనల్ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. రైల్వేస్ అండ్ రోడ్డు సేఫ్టీ అడిషనల్ డీజీపీగా మహేష్ భగవత్, ఎస్‌పిఎఫ్ డీజీగా అనిల్ కుమార్, హైదరాబాద్ రేంజ్ ఐజీగా చంద్రశేఖర్‌రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగా ఎం. రమేష్, సీఐడీ డీఐజీగా రమేష్ నాయుడు బదిలీ కార్ హెడ్ క్వార్టర్స్ జాయింట్ సీపీగా సత్యనారాయణ నియామకం అయ్యారు. ఇంటెలిజెన్స్ డీఐజీగా సుమతి, సెంట్రల్ జోన్ డీసీపీగా శరత్‌చంద్ర పవర్ నియమితులయ్యారు. అలాగే పలువురు ఐపిఎస్‌లకు పదోన్నతులు దక్కాయి.

## చైనాలో తీవ్ర

# భూకంపం

(మొదటి పేజీ తరువాయి..)

సమయంలో వరుస ప్రకంపనలు వచ్చాయని తెలిపింది. భూకంపం ధాటికి గన్సు, క్వింఘై ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమైనట్లు మీడియా పేర్కొంది. భూకంప తీవ్రత 5.9గా రికార్డయినట్లు యుఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. భవనాలు, రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని, నీరు, విద్యుత్ మరియు కమ్యూనికేషన్ లైన్లు ధ్వంసమైనట్లు తెలిపింది. గన్సులో 105 మంది మరణించగా, మరో 397 మంది గాయపడ్డారని, వీరిలో 16 మంది పరిస్థితి విషమంగా ఉందని ప్రావిన్షియల్ ఎమ్జ్గ÷న్సీ మేనేజ్‌మెంట్ విభాగం ప్రతినిధి హాన్ షుజన్ ఓ ప్రకటనలో తెలిపారు. క్వింఘై ప్రావిన్స్‌లో 11 మంది మరణించగా, సుమారు 140 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. భూకంపం కారణంగా ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు పూర్తిస్థాయి సహాయక చర్యలు చేపట్టాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆదేశించారు. తక్షణ సహాయక చర్యలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని, గాయపడినవారికి తక్షణమే చికిత్స అందించాలని అధికారులకు స్పష్టం చేశారు. భూకంపం ప్రభావంతో సంభవించే మార్పుల వల్ల పరిస్థితులు దిగజారకుండా చూడాలన్నారు. కాగా, ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 నుండి మైనస్ 9 డిగ్రీలకు పడిపోయినట్లు చైనా వాతావరణ యంత్రాంగం తెలిపింది. సహాయక చర్యల్లో భాగంగా 4,000 మంది అగ్నిమాపక సిబ్బంది, సైనికులు, పోలీసులను పంపారు. ఆ ప్రాంతంలో కమాండ్ పోస్టను ఏర్పాటు చేసినట్లు పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ వెస్టర్న్ థియేటర్ పేర్కొంది. గతేడాది సెప్టెంబర్‌లో చైనాలోని నైరుతి ప్రావిన్స్ సిచువాన్‌లో 6.8 తీవ్రతతో భూకంపం వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 74 మంది మరణించారు.

## ఢిల్లీలో బిజీబిజీగా

# సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి..)



బిజీ బిజీగా ఉండనున్నారు. ఢిల్లీలో అధికార నివాసాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. ఢిల్లీలోని తుగ్లక్ రోడ్ నంబర్ 23లో ఉన్న అధికారిక నివాసానికి సీఎం రేవంత్‌రెడ్డి చేరుకున్నారు. తొలిసారి అధికారిక నివాసానికి సీఎం రేవంత్ వచ్చారు.మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ( ఐఅఖీ ) అధికారిక నివాసం నుంచి ఖాళీ చేయడంతో ఈరోజు సీఎం రేవంత్ సందర్శించారు.సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారి ఢిల్లీలోని తుగ్లక్‌రోడ్డులో గల బంగ్లాకు సీఎం రేవంత్‌రెడ్డి వచ్చారు. అలాగే ఎపి భవన్‌పైనా అధికారులతో చర్చించారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా దేశ రాజధాని న్యూ ఢిల్లీలో నూతన తెలంగాణ బవన్ నిర్మిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. న్యూ ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్, రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఉమ్మడి ఆస్తుల విభజనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. న్యూ ఢిల్లీ లోని తన నివాసంలో ఈ అంశంపై తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, భవన్ ఓఎస్డీ సంజయ్ జాజుతో మంగళ వారం ఆయన సమీక్ష నిర్వహించారు. భవన్ మొత్తం విస్తీర్ణం ఎంత....? అందులో ఉన్న భవనాలు, వాటి స్థితి, అందులో తెలంగాణ వాటా వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.. ఉమ్మడిగా 19.781 ఎకరాల భూమి ఉందని... అధికారులు తెలిపారు. ఇందులో ఉమ్మడి భవన్ పరిధిలోని 8.781 ఎకరాల్లో శబరి బ్లాక్, అంతర్గత రోడ్లు, గోదావరి బ్లాక్, 3.359 ఎకరాల్లో ఓల్డ్ నర్సింగ్ హాస్టల్, 7.641 ఎకరాల్లో పటౌడి హౌస్ ఉన్నాయని అధికారులు తెలిపారు. తెలంగాణ వాటా కింద ఎంత భూమి వస్తుందని సీఎం ప్రశ్నించారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం మన రాష్ట్రం తెలంగాణకు 8.245 ఎకరాల భూమి వస్తుందని, ఏపీకి 11.536 ఎకరాలు 41.68:58.32 నిష్పత్తి లో) వెళుతుందని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ప్రస్తుత భవనాల స్థితి, అధికారులు, సిబ్బంది నివాస గృహాల స్థితిపై సీఎం ఆరా తీశారు... మూడు, నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించినవి కావడంతో చాలా వరకు శిథిలావస్థకు చేరాయని, మరమ్మతులు చేయిస్తున్నామని రెసిడెంట్ మిషనర్ గౌరవ్ ఉప్పల్ తెలిపారు... తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా నూతన భవనం నిర్మించుకుందామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. అంతకు ముందు రెండు రాష్ట్రాలమధ్య ఉన్న ఆస్తుల విభజనపై దృష్టి సారించాలని సీఎం అధికారులను ఆదేశించారు.. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుతం భవన్ మ్యాప్ ను పరిశీలించారు. ఆస్తుల విభజనపై అధికారులకు పలుసూచనలు ఇచ్చారు. మంగళ, బుధవారం ఢిల్లీలోనే సీఎం రేవంత్‌రెడ్డి ఉండనున్నారు. ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలను రేవంత్‌రెడ్డి కలవనున్నారు. కాగా.. ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణ, ఎమ్మెల్సీల ఎంపిక సహా పార్లమెంటు ఎన్నికల్లో వ్యవహరించాల్సిన అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి చర్చించనున్నారు. సోనియాగాంధీని తెలంగాణ నుంచి పోటీ చేయాలని విజ్ఞప్తి చేస్తూ పీఏసీ చేసిన తీర్మానాన్ని అధిష్ఠానానికి అందించనున్నారు. అలాగే, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, తదితర అంశాలపైనా కేంద్రంలోని ముఖ్యులను కలిసి వారితో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అపాయింట్‌మెంట్ కోరినట్లు సమాచారం. ఢిల్లీ పర్యటన ముగించుకుని గురువారం తిరిగి హైదరాబాద్‌కు సీఎం రేవంత్‌రెడ్డి బయలుదేరి వచ్చే అవకాశం ఉంది.

## న్యూ ఇయర్ వేడుకలపై

# ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి..)

గడిచిన 24 గంటల్లో నగరంలో భారీగా డ్రగ్స్ సీజ్ చేశారు. ఎస్ఆర్ నగర్, చైతన్యపురి, ఫిలింనగర్‌లో పలు ముఠాలను అరెస్ట్ చేశారు. న్యూ ఇయర్ వేడుకలే టార్గెట్ డ్రగ్స్ సరఫరా జరుగుతున్న నేపథ్యంలో మూడు పోలీస్ కమిషనరేట్ పోలీసులు మరింతగా అప్రమత్తమయ్యారు. టీ నాబ్ పోలీస్ ,హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ ,ఎస్ఓటీ పోలీసులు రంగంలోకి దిగి డ్రగ్స్ సరఫరాపై మరింత దృష్టి సారించారు. ప్రధానంగా పబ్బులు, బార్లపై దృష్టి కేంద్రీకరించారు. ఎక్కడెక్కడ ఇది సరఫరా అవుతందో గుర్తించే పనిలో పడ్డారు.

# నేటినుంచి తిరిగి అసెంబ్లీ సమావేశాలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్19:** శాసనసభ సమావేశాలు తిరిగి బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 11గంటలకు సమావేశాలు ప్రారంభం కానున్నాయి. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం తరవాత అసెంబ్లీ 20కి వాయిదా పడింది. దీంతో నేటినుంచి జరిగే సమావేశాలు మరింత వాడీవేడీగా జరుగనున్నాయి. ప్రధానంగా ఆర్థిక పరిస్థితిపై శ్వేతప్రతం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

అలాగే అన్ని శాఖల ఆర్థికస్థితిగతులపై కాంగ్రెస్ పత్రాల విడుదలకు సిద్ధం అయ్యింది. ఇప్పటికే అసెంబ్లీలో బిఆర్ఎస్ తీరును కాంగ్రెస్ ప్రభుత్వం ఎండగట్టింది. అన్ని శాఖలపైనా శ్వేతపత్రాలు విడుదల చేస్తామని, ఆర్థికస్థితిలో పాటు, అక్రమాలను సభ ముందుంచుతామని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత పదేళ్ల అక్రమాలపై చర్చిస్తామని సభావ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు కూడా చెప్పారు. వాస్తవాలను ప్రజలకు తెలిపేందుకు సభలో వివరాలు సమర్పిస్తామని అన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ శాఖలన్నింటిపైనా శ్వేత పత్రాలను విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తమంటే ప్రతిపక్షాలకు అవకాశం ఇచ్చారా అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉందని అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేస్తాం. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడిన మాటలు మాజీమంత్రులు కేటీఆర్, హరీష్‌రావు చెప్పించారా? ప్రభుత్వం మారింది. దానికి అగుగుణంగా వ్యవహరించాలి. ప్రజలు మార్పు కోరుకున్నారు. మీరు చేసింది బంగారు తెలంగాణ అయితే ప్రజావాణి నుంచి వేల పిటిషన్లు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. అయితే బుధవారం జరగబోయే శాసనసభ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క దీనిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఈ క్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు, మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు లేఖ రాశారు. రేపు సభలో తమకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వాలని సభాపతిని హరీశ్‌రావు కోరారు. నేటి నుంచి జరిగే శాసనసభ సమావేశాలలో ఆర్థిక, సాగునీటి, విద్యుత్ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు సమాచారం ఉంది. ఒక వేళ ప్రభుత్వానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అనుమతించినట్లైతే, దీనికి సంబంధించి ప్రధాన ప్రతిపక్షంగా ప్రజలకు సభ ద్వారా మా వర్షన్ తప్పక చెప్పవలసి ఉంటుంది. మేము కూడ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం అని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు.బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ నేత మృత్యుంజయం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వం వచ్చి 10 రోజులు కూడా కాలేదు బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదన్నారు. ఓటమిని జీర్ణించుకోలేక పిచ్చిగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేస్తే తమకు కూడా అవకాశం ఇవ్వాలని హరీష్ రావు అంటున్నారన్నారు. పది సంవత్సరాలుగా మీరు దోచుకున్నది ప్రజలకు కనిపిస్తుంది కాబట్టే ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. మీకు అంత భయం ఎందుకు. ప్రభుత్వంలో జరుగుతున్న తీవ్ర దోపిడీ నీటి పారుదల శాఖ, ఆర్థిక, విద్యుత్‌లో జరిగిన దోపిడీ బయటపడుతుందని అన్నారు.

# ప్రధాని అపాయింట్‌మెంట్ కోరిన సిఎం రేంవత్

**న్యూఢిల్లీ,డిసెంబర్19:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి ఢిల్లీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ముఖ్యనేతలు ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీతో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణ, ఎమ్మెల్సీల ఎంపిక సహా పార్లమెంటు ఎన్నికల్లో వ్యవహరించాల్సిన అంశాలపై చర్చించనున్నారు. సోనియాగాంధీని తెలంగాణ నుంచి పోటీ చేయాలని విజ్ఞప్తి చేస్తూ పీఏసీ చేసిన తీర్మానాన్ని అధిష్ఠానానికి అందించనున్నారు. అలాగే, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, తదితర అంశాలపైనా కేంద్రంలోని ముఖ్యులను కలిసి వారితో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# ఉమ్మడి జిల్లాల వారీగా
# బిజెపి కార్యాచరణ

- ప్రజల్లోకి మరోమారు కమలం నేతలు
- లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా వ్యూహాలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్19:**
అసెంబ్లీ ఎన్నికలు ముగిసాయి. లోక్‌సబ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఈ క్రమంలో తెలంగాణపై బిజెపి ప్రత్యేక దృష్టి సారించింది. బండిసంజయ్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉన్న జోష్ ఇప్పుడు బిజెపిలో కానరావడం లేదని మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో స్పష్టమ య్యింది. కనీసం 20 సీట్లు వస్తాయన్న చోట కేవలం 8 సీట్లు మాత్రమే దక్కాయి. అందులో గోషామహల్ రాజాసింగ్ గెలుపు కేవలం ఆయన వ్యక్తిగతంగానే భావించాలి. బిజెపి కోసం ప్రస్తుత అధ్యక్షుడు కిషన్ రెడ్డి కష్టపడుతున్నట్లు కనిపిస్తున్నా..క్షేత్రస్థాయిలో పని కావడం లేదు. ప్రజలు కూడా పెద్దగా గుర్తించడం లేదు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బండిని దింపి కిషన్‌రెడ్డికి పగ్గాలు అప్పగించినా పరిస్థితి మారలేదు. ఎంతగా దూకుడు ప్రదర్శించినా... బిఆర్‌ఎస్ తో పార్టీ మిలాఖత్ అయ్యిందన్న ప్రచారం నుంచి బిజెపి తప్పించుకోలేక పోయింది. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో అటు బిఆర్‌ఎస్‌ను, ఇటు బిజెపిని దెబ్బకొట్టారు. రెండు పార్టీలు కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసే అన్ని సీట్లు వస్తాయని భావించి భంగపడ్డారు. మోడీ, అమిత్ షా,ఇతర కేంద్రమంత్రులు ఉద్వగపూరిత ప్రసంగాలు చేసినా ..వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని చెప్పినా ఎందుకో అందులో కిక్కులేకుండా పోయింది. తెలంగాణలో అధికారంలోకి వస్తామన్న ఆకాంక్ష నెరవేరలేదు. బండిని ఎందుకు మార్చారన్న ప్రశ్న సామాన్య కార్యకర్తల్లో గట్టిగా వినిపిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణలో మరోమారు ఎంపి సీట్లు లక్ష్యంగా బిజెపి కసరత్తుముమ్మరం చేస్తోంది. ప్రధాని మోదీ పాలన, ప్రజల మద్దతుతో తెలంగాణలో బీజేపీ అత్యధిక సీట్లను గెలుస్తుందన్న ధీమాలో ఉన్నారు. అందుకే




అసెంబ్లీ ఎన్నికలు ముగియడంతో బీజేపీ పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించింది. గ్రేటర్‌లోని 24 నియోజక వర్గాల్లో.. గోషామహల్‌లో విజయం సాధించిన పార్టీ పలుచోట్ల ఓట్ల శాతాన్ని పెంచుకుంది. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతోంది. గ్రేటర్ పరిధిలో హైదరాబాద్, సికింద్రాబాద్, చేవెళ్ల లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. వీటిలో సికింద్రాబాద్ బీజేపీ ఖాతాలోనే ఉండగా.. ఆ స్థానాన్ని నిలుపుకోవడం తోపాటు ఈసారి మల్కాజిగిరి నుంచి జెండా ఎగురేయాలని కమలనాథులు కలలు కంటున్నారు. హైదరాబాద్ లోక్‌సభ పరిధిలో మజ్లిస్ ఆధిపత్యం ఉండడంతో మిగతా రెండు సికింద్రాబాద్, మల్కాజిగిరి పార్లమెంట్ స్థానాలు బీజేపీకి కీలకం. సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. మల్కాజిగిరి నుంచి గత లోక్‌సభ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్‌రావు పోటీ చేసి ఓడిపోయారు. సికింద్రాబాద్, హైదరాబాద్ కంటే ఈసారి మల్కాజిగిరి పార్లమెంట్ టికెట్‌పై ఎక్కువ మంది అభ్యర్థులు ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే టికెట్‌పై కన్నేసిన నాయకులు ఎవరికి వారు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇందులో ఈటెల రాజేందర్, రాంచందర్ రావు తదితరులు ఉన్నారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. మల్కాజిగిరి లోక్‌సభ పరిధిలో బీజేపీ ఓటు బ్యాంక్ గణనీయంగా పెరిగింది. దీని పరిధిలో మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, ఉప్పల్, ఎల్బీనగర్, కంటోన్మెంట్, కూకట్‌పల్లి సెగ్మెంట్లు ఉన్నాయి. కూకట్‌పల్లి మినహా మిగతా ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో పోటీ చేసిన బీజేపీ మంచి ఓట్లు రాబట్టింది. ఉప్పల్‌లో 55,427, మేడ్చల్‌లో 50,535, మల్కాజిగిరిలో 47,332, కంటోన్మెంట్‌లో 41,888, ఎల్‌బీనగర్‌లో 89,075, కుత్బుల్లాపూర్‌లో 1,02,423 ఓట్లు బీజేపీ అభ్యర్థులకు వచ్చాయి. ఈ ఆరు నియోజకవర్గాల్లో కలిపి మొత్తం ఓట్లు 3,86,680. గత లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే 82,398 ఓట్లు అదనం. ఇందులో బీజేపీ పొత్తుతో జనసేన పోటీ చేసిన కూకట్‌పల్లి కాకుండానే మంచి ఆధిక్యతను కనబర్చిందని నాయకులు భావిస్తున్నారు. కూకట్‌పల్లిలో జనసేన అభ్యర్థికి 39,830 ఓట్లు పోలయ్యాయి. దీంతో ఈసారి మల్కాజిగిరిలో బలమైన అభ్యర్థిని బరిలోకి దించితే సులువుగా గెలుస్తామనే ధీమాతో పార్టీ ఉంది. మల్కాజిగిరి లోక్‌సభ టికెట్ కోసం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ దృష్టి పెట్టారు. ఇటీవల ఆయన అగ్రనేతలను కలిసి మల్కాజిగిరి ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావు, బీజేపీ సీనియర్ నేత మురళీధర్‌రావు కూడా మల్కాజిగిరి నుంచి పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు తెలిసింది. పార్టీ ఆదేశిస్తే మల్కాజిగిరి నుంచి పార్లమెంట్‌కు పోటీ చేస్తానని ఆ పార్టీ నేత ఈటల రాజేందర్ ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పుడు అధికార కాంగ్రెస్‌ను ఢీకొని గెలుస్తారా అన్నదే అనుమానాం. ఈ సీటులో సిఎం రేవంత్ రెడ్డి గతంలో ఎంపిగా గెలిచారు. మొత్తంగా బిజెపి మొన్నటి ఓట్లను లెక్కలు వేసుకుని రంగంలోకి దిగాలని చూస్తోంది.

## కుటుంబం హత్య కేసులో మరో ముగ్గురి అరెస్ట్

**నేటి ఫోకస్ న్యూస్, నిజామాబాద్-డిసెంబర్19:**
జిల్లాలో సంచలనం రేపిన ఆరు హత్యల కేసులో నిందితుడు గొల్ల ప్రశాంత్‌తో పాటు మరో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని ప్రశాంత్ గ్యాంగ్ దారుణంగా హత్య చేసింది. మాక్లూర్‌కు చెందిన తన మిత్రుడు ప్రసాద్‌తో పాటు భార్య రమణి, ఇద్దరు పిల్లలు చైత్రిక, చైత్రిక్, చెల్లెల్లు స్వప్న, స్రవంతిలను ప్రశాంత్ చంపేశాడు. ప్రసాద్ ఇంటిని సొంతం చేసుకునేందుకు నిందితుడి గ్యాంగ్ ఈ వరుస హత్యలకు పాల్పడింది. ప్రశాంత్ రాజకీయ అండదండలతో భూ వివాదాలు, సెటిల్‌మెంట్లు చేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రసాద్‌కు చెందిన ఇంటిపై కన్ను పడగా.. దానిని సొంతం చేసుకునేందుకు ప్రశాంత్ ఇంత దారుణంగా ఆరుగురిని హతమార్చాడు. కామారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టనున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ మీడియాకు వెల్లడించనున్నారు.

## తోటి విద్యార్థునుల వేధింపులు
## బీఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్య

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్19:**
విద్యార్థినుల వేధింపులు తట్టుకోలేక ఓ విద్యార్థిని మృతి చెందింది. ఈ సంఘటన నాగర్‌కర్నూలు జిల్లా చారకొండ మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంఅనూష (23) అనే యువతి రంగారెడ్డి జిల్లా షేర్‌గూడలో ఓ ప్రైవేటు కాలేజీలో బీఫార్మసీ మూడో సంవత్సరం చదువుతోంది. ఆ యువతి హాస్టల్‌లో ఉంటుంది. కాలేజీ, హాస్టల్‌లో తోటి విద్యార్థినులు వేధిస్తున్నారని సోదరుడు విజేందేర్ గౌడ్‌కు సమాచారం ఇచ్చింది. విజేందేర్ వెంటనే ఆమెను తీసుకొని ఇంటికి వెళ్లిపోయాడు. పొలం దగ్గర పనులు ఉండడంతో తల్లిదండ్రులను వ్యవసాయ బావి దగ్గర తీసుకెళ్లాడు. అనంతరం ఇంటికి వచ్చేసరికి అనూష ఉరేసుకొని కనిపించింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాళేశ్వరంపై సిబిఐ విచారణ చేయాలి

**గతంలో డిమాండ్ చేసి ఇప్పుడు ఎందుకు దూరం**
**ప్రభుత్వ తీరుపై అనుమానముందున్న రఘునందన్**

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్19:**
కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై సిబిఐ విచారణ జరపాలని బీజేపీ నేత రఘునందనరావు డిమాండ్ చేశారు. గతంలో దీనిని పరిశీలించి సిబిఐ విచారణ చేయిస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. కాళేశ్వరంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని కాగ్ నివేదిక అడిగిందని.. మార్చ్ 2023లోనే కాగ్ లేఖ పంపిందని బీజేపీ నేత రఘునందనరావు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తమ బండారం ఎక్కడ బయట పడుతుందో అని భయపడి దీన్ని రాష్ట్ర ప్రభుత్వం దాచి పెట్టిం దన్నారు. కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరు పట్ల తమకు అనుమానాలు న్నా యన్నారు. దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కాం కాళేశ్వరం



ప్రాజెక్ట్‌లో జరిగిందన్నారు. రేవంత్ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సీబీఐ ఎంక్వైరీ చేయాలని అమిత్ షాకు లేఖ రాశారని.. ఇప్పుడెందుకు కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణకు రేవంత్ లేఖ రాయట్లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ కాదని.. అది ప్రాజెక్ట్‌లో చిన్న భాగమే అని అన్నారు. కాళేశ్వరం పక్కన పెట్టేసి మెడిగడ్డ వరకే చర్చ సాగుతోందన్నారు. ప్రాజెక్ట్ కృంగినప్పుడు మేడిగడ్డ సందర్శనకు వెళ్లిన రాహూల్ గాంధీ కాళేశ్వరం సొమ్మును రికవరీ చేసి .. ప్రజల ఖాతాలో వేస్తామని చెప్పిన మాటేమిటని ప్రశ్నించారు. స్కాం వెనకాల మేఘ ఇన్ఫాస్టక్చర్ కంపెనీ ఉందని ఆరోపించారు. ఎల్ అండ్ టీ వరకే కాళేశ్వరం స్కాం పరిమితం చేయాలని చూస్తున్నారన్నారు. మేఘ కంపెనీకి కర్ణాటకలో కొన్ని ప్రాజెక్ట్స్ దక్కాయన్నారు. అక్కడ ప్రభుత్వంలో ఉన్న ఓ ప్రజాప్రతినిధిని మేఘా పెద్దలు కలిసినట్టు సమాచారం ఉందన్నారు. దీంతో మేఘ ఇన్ఫాస్టక్చర్‌ను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని అనుమానం కలుగుతోందన్నారు. హైకోర్ట్ జడ్జి విచారణ అనేది కేసును పక్క దారి పాటించడానికి మాత్రమే అని.. దీనిపై సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. మేఘ కరప్షన్ మీద సీబీఐ విచారణకు ఆదేశించాలని రేవంత్ కేంద్రాన్ని కోరాలన్నారు. దానికి సంబంధించిన ఆధారాలు కావాలంటే తాను ఇస్తాను అని బీజేపీ నేత రఘునందనరావు వెల్లడించారు.

## పంటనష్టపోవడంతో కౌలురైతు ఆత్మహత్య

**నేటి ఫోకస్ న్యూస్, విజయవాడ-డిసెంబర్19:**
కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలో మరో కౌలు రైతు ఆత్మహత్యాయత్నం కలకలం రేపుతోంది. తుఫాను కారణంగా పంట నష్ట పోవడంతో అవనిగడ్డ మండలం అశ్వారావుపాలెం గ్రామానికి చెందిన తకెళ్ళ శ్రీ పూర్ణయ్య(35) పురుగు మందు తాగాడు. శ్రీ పూర్ణయ్య 15 ఎకరాలు కౌలు వ్యవసాయం చేస్తున్నాడు. తుఫాను కారణంగా పొలం పడిపోయి మొలిచిపోవడంతో కోత కోసెందుకు వీలు కాని పరిస్థితితో కౌలు రైతు తీవ్ర మనస్తాపం చెందాడు. దీంతో ఈరోజు (మంగళవారం) ఉదయం పొలం వెళ్లి పురుగుల మందు తాగి పడిపోవడంతో సమీప రైతులు గుర్తించారు. వెంటనే పూర్ణయ్యను అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పూర్ణయ్య ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలిసిన మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆస్పత్రికి చేరుకుని పూర్ణయ్య కుటుంబాన్ని పరామర్శించారు.



## కాళేశ్వరం సేఫ్టీపై విచారణ

**వివరాలు సమర్పించాలని ప్రభుత్వానికి ఆదేశం**

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్19:**
కాళేశ్వరం ప్రాజెక్ట్ సేఫ్టీపై దాఖలైన పిటిషన్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది. మంగళవారం మేడిగడ్డ పిల్లర్ కుంగిన ఘటనపై హైకోర్టులో విచారణ జరిగింది. సీబీఐతో విచారణ జరిపించాలని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేత నిరంజన్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఘటన జరిగిన సమయంలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీకి పలు ఫిర్యాదులు వెళ్లాయి. వచ్చిన ఫిర్యాదులను అను సరించి రాష్ట్ర సీఎస్‌కు నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటి లేఖ రాసింది. సీఎస్ నుంచి సమాచారం తీసుకుని రెండు వారాల్లోపు పూర్తి వివరాలు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయి దా వేసింది. ఈమేరకు వవరాలు అందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## జూడాలతో మంత్రి దామోదర చర్చలు సఫలం

**సమ్మె యోచన విరమించినట్లు ప్రకటన**

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్19:**
ఆరోగ్య శాఖా మంత్రి దామోదర్ రాజనర్సింహాతో జూనియర్ డాక్టర్ల చర్చలు సఫలమయ్యాయి. మంగళవారం మంత్రి దామోదర రాజనర్సింహాతో జూనియర్ డాక్టర్లు సమావేశమయ్యారు. ఈ సందర్బంగా ప్రతి నెల 15వ తేదీ వరకు స్టైఫండ్ విడుదల చేస్తామని జూడలకు మంత్రి హామీ ఇచ్చారు. జూడాల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి పేర్కొన్నారు. మంత్రి హామీతో సమ్మెకు వెళ్లబోమని జూనియర్ డాక్టర్లు స్పష్టం చేశారు. రెండు నెలల్లో నూతన ఉస్మానియా ఆస్పత్రి భవనంకు శంకుస్థాపన చేస్తాం అని ఆరోగ్యశాఖ మంత్రి హామీ ఇచ్చారని సమావేశం అనంతరం జూడాలు మీడియాకు తెలిపారు. పెరిగిన సీట్లకు అనుగుణంగా హాస్టల్ సదుపాయం కలిపిస్తామని అన్నారన్నారు. స్టేట్ వైడ్‌గా డీఎన్‌బీ 46 మంది ఉన్నారని.. వారికి స్టైఫండ్ ఇస్తామని హామీ ఇచ్చారని జూనియర్ డాక్టర్లు వెల్లడించారు.

## కొత్త సంవత్సర వేడుకలు
## డ్రగ్స్ సరఫరాలపై పోలీసుల దృష్టి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్19:**
కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా నగరంలో డ్రగ్స్ సర ఫరాపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎక్కడిక్కడ తని ఖీలు నిర్వహిస్తూ డ్రగ్స్ సరఫరాను అడ్డుకునేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే పలుచోట్ల భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. తాజాగా నగరంలో టీఎస్‌ఎన్‌ఏబీ ఆకస్మిక తనిఖీలు కొనసా గుతున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్‌లో ఏపీకి చెందిన భీమవరం, నెల్లూరు డ్రగ్స్ ముఠాలను అదుపులోకి తీసు కున్నారు. గడిచిన 24 గంటల్లో నగరంలో భారీగా డ్రగ్స్ సీజ్ చేశారు. ఎస్‌ఆర్ నగర్, చైతన్యపురి, ఫిలింనగర్‌లో పలు ముఠాలను అరెస్ట్ చేశారు. న్యూ ఇయర్ వేడుకలే టార్గెట్ డ్రగ్స్ సరఫరా జరుగుతున్న నేపథ్యంలో మూడు పోలీస్ కమిషనరేట్ పోలీసులు మరింతగా అప్రమత్తమ



య్యారు. టీ నాబ్ పోలీస్ ,హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ ,ఎస్ ఓటీ పోలీసులు రంగంలోకి దిగి డ్రగ్స్ సరఫరాపై మరింత దృష్టి సారించారు. ప్రధానంగా పబ్బులు, బార్లపై దృష్టి కేంద్రీకరించారు. ఎక్కడెక్కడ ఇది సరఫరా అవుతందో గుర్తించే పనిలో పడ్డారు.

## ప్రజావాణికి భారీగా స్పందన



- ప్రలు తరలి రావడంతో ట్రాఫిక్ జామ్
- అర్జీలు స్వీకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్19:**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక చేపట్టిన కార్యక్రమాల్లో ఒకటి ప్రజావాణి కార్యక్రమానికి జనసం దోహం పెరిగింది. ప్రజాభవన్‌లో ప్రతీ మంగళవారం, శు క్రవారాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా మంగళ వారం ప్రజాభవన్‌లో ప్రజావాణి కార్యక్రమం మొదలైంది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు ప్రజా వాణి ఉండనుంది. అయితే ఉదయం నుండే ప్రజలు ఇస్తు న్న వినతులను అధికారులు స్వీకరిస్తున్నారు. ఉదయం 10 గంటలలోపు ప్రజాభవన్ చేరుకున్న వారికి వినతులు ఇచ్చే అవకాశం ఉండటంతో భారీగా జనాలు తరలివచ్చారు. తమ సమస్యలు చెప్పుకోవడానికి పలు జిల్లాల నుంచి ప్రజ లు ప్రజాభవన్‌కు వచ్చారు. ధరణి సమస్యలు, పెన్షన్, డబు ల్ బెడ్ రూం సమస్యలపైనే జనం ఎక్కువగా వస్తున్న పరిస్థితి. ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొననున్నారు. ప్రజావాణికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో ప్రజా భవన్ పరిస రాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు నెమ్మదిగా కదులుతుండటంతో పంజాగుట్ట,బంజారాహిల్స్, బేగం పేట, హెచ్‌పీఎస్, తాజ్ వివంతా, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, షాపర్స్ స్టాప్ వరకు ట్రాఫిక్ జామ్ అయింది. వాహనాలను క్లియర్ చేసారు.

## సీరియల్ కిల్లర్ బృందం అరెస్ట్

- ప్రసాద్ కుటుంబం హత్యను ఛేదించిన పోలీసులు
- అప్పులు చెల్లించలేక..ఆస్తి కాజేసే క్రమంలో హత్యలు
- హంతకులను మీడియా ముందు ప్రవేశ పెట్టిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన కామారెడ్డి ఎస్పీ సింధుశర్మ

**నేటి ఫోకస్ న్యూస్, కామారెడ్డి-డిసెంబర్19:**
ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సంచలనం సృష్టించిన ఆరు హత్యల కేసును కామారెడ్డి పోలీసులు ఛేదించారు. నిందితుడు ప్రశాంత్‌ను కామారెడ్డి ఎస్పీ సింధూ శర్మ మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఎస్పీ పేర్కొన్న వివరాల మేరకు.. ఆర్థిక లావాదేవీలతోనే వరుస హత్యలను నిందితుడు చేసినట్లుగా పేర్కొన్నారు. గతంలో తీసుకున్న అప్పును చెల్లించలేక ప్రసాద్ ను నమ్మబలికి తన ఆస్తులను సైతం కాజేసేందుకు హంతకుడు ప్రశాంత్ కుట్రలకు దిగినట్లుగా తెలిపారు. ప్రసాద్ ఆస్తులను తన పేరిట బదలాయించుకున్న తర్వాత ఆ కుటుంబాన్ని హతం చేస్తే అడిగే వారుండరని భావించి తన తల్లి ఒడ్డెమ్మ సహాయంతో ఇదంతా చేసినట్లుగా ఎస్పీ సింధూ శర్మ చెప్పారు. ప్రధాన నిందితుడు ప్రశాంత్‌తో పాటుగా ఒక మైనర్ బాలుడు, మరో ఇద్దరు నిందితులు బానోతు విష్ణు, బానోతు వంశీలను అరెస్టు చేశారు.

వరుస హత్యల కేసులో ప్రధాన నిందితుడు ప్రశాంత్ తో సహా మరో నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ నిందితులను మంగళవారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఎస్ పి చెప్పిన వివరాల ప్రకారం మాక్లూరు మండలంలోని మదనపల్లి అటవీ ప్రాంతంలో ప్రశాంత్,విష్ణు,వంశీ అనే ముగ్గురు నవంబర్ 29న ప్రసాద్‌ను బండరాళ్లు, కర్రలతో కొట్టి చంపేశారు. తర్వాత ప్రశాంత్.. ప్రసాద్ ఇంటికి వచ్చి అతని భార్య శాన్వికను కలిశాడు. ప్రసాద్ జైలులో ఉన్నాడని, అతన్ని కలుద్దామని తీసుకువెళ్లి, బాసర వంతెన వద్ద వంశీ, విష్ణుల సాయంతో ఆమెను చంపి, గోదావరిలో పడేశారు. అదే రోజు ప్రసాద్ చెల్లెలు శ్రావణికి కూడా మాయమాటలు చెప్పి, వడియారం వద్ద ఆమెను హతమార్చి, మృతదేహాన్ని తగులబెట్టారు.అంతటితో దుండగులు ఆగలేదు. ప్రసాద్ తల్లిని, పిల్లలను, మరో చెల్లిని కూడా మాయమాటలు చెప్పి నిజామాబాద్ తీసుకువెళ్లారు. డిసెంబర్ 4న పిల్లల్ని చంపి, మృతదేహాలను డోన్ వద్ద నీళ్లలో పడేశారు. డిసెంబర్ 13న ప్రసాద్ చెల్లెలు స్వప్నను సదాశివనగర్ మండలం భూంపల్లి వద్ద హత్య చేసి, మృతదేహాన్ని పెట్రోల్ పోసి కాల్చేశారు. ప్రశాంత్ పై అనుమానం వచ్చి ప్రసాద్ తల్లి సుశీల లాడ్జినుంచి తప్పించుకుని పారిపోయింది. కామారెడ్డి జిల్లా పాల్వంచలో ప్రశాంత్ ను, మరో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశామని, ప్రసాద్ కుటుంబ సభ్యుల ఫోన్లను ప్రశాంత్ నుంచి స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ సింధు శర్మ చెప్పారు. ప్రసాద్, అతని భార్య మినహా మిగిలిన మృతదేహాలు లభ్యమయ్యాయని తెలిపారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి 44కు ఐదు కిలో మీటర్ల దూరంలో డిసెంబర్ 14న హత్యకు గురైన దివ్యాంగురాలైన ఓ యువతి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. లైంగికదాడి చేసి పెట్రోల్ పోసి నిప్పుపెట్టిన ఈ ఘటనపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేశారు. చుట్టుపక్కల సీసీ టీవీలను పరిశీలించగా ఒక అనుమానాస్పద కారును గుర్తించినట్టు తెలిసింది. ఈ కారు నంబర్‌తోపాటు సెల్‌ఫోన్ సిగ్నల్ డాటాను విశ్లేషించగా మాక్లూర్ మండలంలోని ప్రశాంత్ అనే యువకుడికి సంబంధించిన ఆనవాళ్లు బహిర్గతం అయ్యాయి. సదరు నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నివ్వెరపోయే వాస్తవాలు వెలుగుచూశాయి. నిందితుడు చెప్పిన వివరాల మేరకు హత్యా వివరాలు ఇలా ఉన్నాయి. డబ్బులిస్తానని నమ్మబలికి తొలుత రాచర్లకూన ప్రసాద్‌ను ప్రశాంత్ తన వెంట తీసుకెళ్లాడు. డిచ్‌పల్లి హైవే పక్కన హత్య చేశాడు. అక్కడే పూడ్చిపెట్టాడు. ప్రసాద్, అతడి భార్యను పోలీసులు అరెస్టు చేశారని నమ్మబలికి ప్రసాద్ ఇద్దరి చెల్లెళ్లు స్వప్న (దివ్యాంగురాలు), స్రవంతిని వేర్వేరుగా హంతకులు చంపేశారు. ఇందులో ఒకరి మృతదేహం భూంపల్లి శివారులో దొరకడంతోనే ఈ ఘాతుకం వెలుగులోకి వచ్చింది. వరుసగా మొదటి మూడు హత్యలను ప్రశాంత్ ఒక్కడే చేసినట్టుగా తెలుస్తున్నది. మిగిలిన హత్యలను ప్రశాంత్ సన్నిహితులైన మైనర్లు చేసినట్టు సమాచారం. నిందితులను కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పోలీసులు అదుపులో తీసుకొని విచారిస్తున్నారు. త్వరలోనే పూర్తి వివరాలను పోలీసు ఉన్నతాధికారులు అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది. ఆరుగురి హత్య ఉదంతంలో డిసెంబర్ 8న ప్రసాద్ కూతురు చైత్రిక, డిసెంబర్ 5న చేగుంటలో చెల్లెలు స్రవంతి, డిసెంబర్ 14న భూంపల్లిలో మరో చెల్లె స్వప్న (దివ్యాంగురాలు), డిసెంబర్ 18న కుమారుడు చైత్రిక్ మృతదేహాలను నిజామాబాద్ నిర్మల్ సరిహద్దు వద్ద గల సోన్ బ్రిడ్జి దగ్గర పోలీసులు గుర్తించారు. ప్రసాద్, రమణి మృతదేహాలను వెలికి తీసే పనిలో పోలీసులు ఉన్నారు. సీరియల్ కిల్లర్ ప్రశాంత్ వయసు 25 ఏండ్లే. పేద కుటుంబమే అయినా జల్సాలు చేసేవాడు. కొత్త కార్లు, బైక్‌లను కొని గ్రామంలో షో చేస్తుండటంతో కొంత మందిలో అతడిని ఫాలోఅయ్యేవారు. చిన్న వయసులోనే మాయమాటలు చెప్పడంలో ఆరితేరిన ప్రశాంత్‌కు ఇంతకు మునుపు భూ లావాదేవీల విషయంలో పదుల సంఖ్యలో ప్రజలను మోసం చేసిన చరిత్ర ఉన్నది. వ్యవసాయ భూములకు రుణాలు ఇప్పిస్తానంటూ తన పేరిట ఆస్తులను రాయించుకోవడం.. వాటిని వేరే వ్యక్తులకు అమ్మేసి జల్సాలు చేయడం రివాజుగా మారింది. ఎవరైనా ప్రశ్నిస్తే తనకు పొలిటికల్ బ్యాక్‌గ్రౌండ్ ఉందంటూ పలువురి ఫొటోలు చూపిస్తూ బెదిరింపులకు దిగడం పరిపాటిగా మారింది. మొన్నటి వరకు సైకిల్ కూడా లేని వ్యక్తి ఒక్కసారిగా కొత్త కారు, హైఫై సోకులను చూసి అమాయకులు అతడి బుట్టలో పడిపోయారు. ఇలా చాలా మంది మోసపోయి లబోదిబోమనగా ప్రసాద్ కుటుంబమైతే ఏకంగా ప్రాణాలే కోల్పోవాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా ప్రశాంత్ నడిపించిన భూ దందాల్లో లోతుగా విచారణ చేస్తే మరికొంతమంది అదృశ్యమైన వ్యక్తుల వివరాలు బయటపడే అవకాశాలున్నట్టు మాక్లూర్ ప్రజలు భావిస్తున్నారు. అయితే ప్రశాంత్ చేతిలో హత్యకు గురైన ప్రసాద్ సైతం గతంలో ఒక యువతి ఆత్మహత్య కేసులో నిందితుడు కాగా పలువురిని మోసం చేసిన కేసుల్లోనూ ముద్దాయి కావడం విశేషం.

# విజువల్ వండర్‌గా హనుమాన్

## మూవీ అంచనాలు పెంచేలా అద్భుతంగా ట్రైలర్..



**జాంబీరెడ్డి సినిమా తర్వాత** తేజ సజ్జా, ప్రశాంత్ వర్మ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం హను-మాన్ విజువల్ వండర్‌గా ఉండనుంది. ఈ మూవీ విజువల్స్‌ను బట్టి ఇది అర్థం అవుతోంది. ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్, పాన్ వరల్డ్ సూపర్ హీరో సినిమాగా ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తోన్న ఈ చిత్రం టీజర్ ఇటీవల విడుదలవగా అద్భుతమైన స్పందన వచ్చింది. ఇందులోని విజువల్స్, గ్రాఫిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అయి జాతీయ స్థాయిలో సినిమాపై హైప్ వచ్చింది. అదేవిధంగా ఇప్పటివరకు రిలీజ్ చేసిన మూడు పాటలు ఒకదాన్ని మించి మరోటి సక్సెస్ సాధించాయి. తాజాగా విడుదల చేసిన ట్రైలర్ కూడా అద్భుతంగా ఉంది. ఇంత వరకు మనం ఏ చిత్రంలో చూడని విధంగా అద్భుతమైన గ్రాఫిక్స్, విజువల్స్‌తో మెస్మరైజ్ చేశారు. అదేవిధంగా విలన్ పాత్రధారిని కూడా హాలీవుడ్ సూపర్ హీరోస్ స్థాయిలో మేకోవర్ చేయించిన విధానం, తమ్ముడి కోసం అక్క వరలక్ష్మి అడ్డు నిలవడం వంటి కొన్ని ఆసక్తికర సన్నివేశాలతో సినిమాపై హైప్స్ భారీగా పెరిగేలా చేశారు. సంక్రాంతికి విడుదల అవుతున్న 6 పెద్ద సినిమాలతో పోటీగా వస్తున్న ఈ హనుమాన్ చిత్రమే ఖచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుందని ట్రైలర్‌ను చూస్తూంటేనే అర్థమవుతుంది. సంక్రాంతికి విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్స్ ఇటీవలే ప్రారంభించగా మంగళవారం ఉదయం 3 నిమిషాల 28 సెకండ్స్ నిడివితో థియేట్రికల్ ట్రైలర్ ను విడుదల చేశారు. తేజ సజ్జా సరసన అమృత అయ్యర్ కథానాయికగా, వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా, వినయ్ రాయ్ విలన్‌గా చేస్తున్నారు. గౌరహరి, అనుదీప్ దేవ్, కృష్ణ సౌరభ్ త్రయం సంగీతం అందించారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె నిరంజన్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. హను-మాన్ సినిమాను జనవరి 12న తెలుగు, హిందీ, మరాఠీ, తమిళం, కన్నడ, మలయాళం, ఇంగ్లీష్, స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్‌తో సహా పలు భారతీయ భాషల్లో పాన్ వరల్డ్ సినిమాగా విడుదల చేస్తున్నారు. ఇప్పుడు ఈ వార్తే మన దేశ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటికే విడుదలైన టీజర్,మూడు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. పవర్‌ఫుల్ డైలాగ్స్.. అద్భుతమైన విజువల్స్‌తో ట్రైలర్ అదిరిపోయింది. క్వాలిటీ విషయంలో ప్రశాంత్ వర్మ ఎక్కడా రాజీ పడనట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. 'యతో ధర్మ స్తతో హనుమ..యతో హనుమ..స్తతో జయ'అనే డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభం అవుతుంది. పల్లెటూరిలో ఉండే హీరోకి ఒక స్పెషల్ పవర్ ఉండడం.. విలన్(వినయ్ రాయ్) ఆ పవర్ కోసం ప్రయోగాలు చేయడం.. హీరో గురించి తెలిసి అతన్ని చంపేందుకు ప్రయత్నిస్తే హనుమంతుడు ఎలా కాపాడాడు? అసలు హీరోకి ఉన్న స్పెషల్ పవర్ ఏంటి? మామూలు వ్యక్తికి ఆ పవర్స్ ఎలా వచ్చాయి? రాక్షససంహారం చేయడానికి హనుమంతుడు ఏం చేశాడు? అనేది ఈ సినిమా కథ అని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. 'పోలేరమ్మ మీద ఒట్టు..నా తమ్ముడి మీద చేతులు పడితే ఒక్కొక్కరికి టెంకాయలు పగిలిపోతాయి' అని వరలక్ష్మి శరత్ కుమార్ చేస్నే ÷ట్ సీన్ ట్రైలర్‌కి స్పెషల్ అట్రాక్షన్. 'నీకు కనబడుతుంది ఒకడి ఉన్మాదం మాత్రమే కానీ దాని వెనుక ఒక ఉపద్రవం దాగిఉంది', 'కలియుగంలో ధర్మంకోసం పోరాటే ప్రతి ఒక్కరి వెంట ఉన్నాడు..





# ప్రీ-రిలీజ్ బిజినెస్‌లో పోటాపోటీ

**రెండు ప్యాన్ ఇండియా** చిత్రాలు ఒకేసారి బాక్సాఫీస్‌పై దండయాత్ర చేస్తే.. ఒక్కొక్కసారి రెండిటికీ సరిపడా కలెక్షన్స్ రాలేని పరిస్థితి ఏర్పడుతుంది. అందుకే ప్యాన్ ఇండియా చిత్రాలకు కనీసం రెండు వారాల గ్యాప్ ఉండేలా చూసుకుంటున్నారు. కానీ 'డంకీ', 'సలార్' విషయంలో అలా జరగడం లేదు. కేవలం ఒకే రోజు గ్యాప్‌లో ఈ రెండు సినిమాలు థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతున్నాయి. దీంతో 'సలార్ వర్సెస్ డంకీ' పోటీ మొదలయ్యింది. అందుకే వీటి ప్రీ రిలీజ్ బిజినెస్‌పై ఫ్యాన్స్ దృష్టిపెట్టారు. ఇండియాలో మాత్రమే కాదు.. ఓవర్సీస్‌లో కూడా 'సలార్ వర్సెస్ డంకీ' పోటీ నడుస్తోంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ప్రభాస్ నటించిన 'సలార్', రాజ్‌కుమారీ హిరానీ దర్శకత్వంలో షారుఖ్ ఖాన్ నటించిన 'డంకీ'.. ఈ రెండిటిపై మూవీ లవర్స్‌లో భారీ అంచనాలే ఉన్నాయి. 'సలార్'కంటే ఒకరోజు ముందే 'డంకీ' విడుదల అవుతుంది. అంటే 'సలార్'కంటే 'డంకీ'నే ఎక్కువ రిస్క్ తీసుకోనుంది. ఒకవేళ ముందు విడుదలయిన సినిమా కాస్త నెగిటివ్ టాక్ తెచ్చుకున్నా.. ప్రేక్షకులు వెంటనే 'సలార్'కు షిప్ట్ అయిపోతారు. ప్రస్తుతం ఇండియాలోని ప్రీ రిలీజ్ బిజినెస్ విషయంలో ఏ సినిమా లెక్కలు ఎంత అనే వివరాలు బయటికొచ్చాయి. ఇండియాలో ఫేమస్ స్క్రీన్స్ అయిన పీవీఆర్, ఐనాక్స్, సినీపొలీస్‌లలో ఎన్ని టికెట్స్ బుక్ అయ్యాయి. వాటి వల్ల ఎన్ని కలెక్షన్స్ వచ్చాయి అనే వివరాలు సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్నాయి. 'డంకీ' విషయానికొస్తే.. రూ.2.22 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగింది. ఇండియాలో మొత్తంగా 'డంకీ' ప్రీ రిలీజ్ బిజినెస్ రూ.4.32 కోట్లకు చేరుకుంది.

# సినిమాల్లోకి నిహారిక రీఎంట్రీ..



**తెలుగువారికి పరిచయం** అక్కరలేని పేరు నిహారిక కొణిదెల. నాగబాబు కూతురుగా వెబ్ సిరిస్‌లతో, గేమ్ షో లతో ఇప్పటికే సుపరిచితమైన ఈ అమ్మడు ఒక మనసు సినిమాతో వెండితెర ప్రవేశం కూడా చేసింది. ఆ తర్వాత మరో రెండు చిత్రాలు చేసి సినిమాలలకు ఫుల్ స్టాప్ పెట్టింది. అనంతరం పెళ్లి చేసుకోవడం, విడాకులు తీసుకోవడం చకచకా అయిపోయాయి. ఆపై నిర్మాతగా మారి ఓటీటీకి వెబ్ సిరీస్, సినిమాలు నిర్మించింది. తాజాగా నిహరికా సినిమాలోకి రీ ఎంట్రీ ఇస్తుండడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. సోమవారం అమె జన్మదినం సందర్భంగా సిక్స్ సినిమాస్ సంస్థ నిర్మిస్తున్న 'వాట్ ద ఫిష్' చిత్రంలో ఆమె ప్రధాన పాత్ర పోషిస్తున్న అష్టలక్ష్మి అకా ఏయస్ హెచ్ పాత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ ను విడుదల చేశారు. ఇందులో నిహారిక స్టైలిష్ గా నడుస్తూ కనిపించింది. ఈ పాత్రని యూనిక్‌గా డిజైన్ చేసినట్లు దర్శకుడు చెప్పారు. ఈ సినిమాతో వరుణ్ కోరుకొండ దర్శకుడిగా పరిచయమవుతుండగా శక్తికాంత్ కార్తీక్ సంగీతం అందిస్తున్నారు. ఇదిలా ఉండగా 10 నెలల క్రితం మొదటిసారి ఈ సినిమా టైటిల్ ను వాట్ ది ఫిష్ ప్రకటించగా, ఈ యేడాది మే నెలలో మనోజ్ జన్మదినం సందర్భంగా ఫస్ట్ లుక్ తో మరో గ్లింప్స్ విడుదల చేసి 'వాట్ ద ఫిష్' అంటూ సినిమా ట్యాగ్ లైన్ మార్చారు. ఆ తర్వాత వెన్నెల కిషోర్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. మళ్లీ ఇన్నాళ్లకు దాదాపు 6 నెలల తర్వాత నిహారికా ఆన్ ది బోర్డ్ అంటూ ఫస్ట్ లుక్ విడుదల చేయడంతో మరోసారి ఈ సినిమా ట్రెండింగ్ లోకి వచ్చింది. నిహారిక ఫస్ట్ లుక్ విడుదల సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఎక్కడా మంచు మనోజ్ పేరు ప్రస్తావన లేకపోవడం ఇప్పుడు చర్చనీయాంశం గా మారింది. సోషల్ మీడియాల్లోనూ ఎక్కడా ఆయన పేరు కనబడలేదు అఖరుకు చిత్ర నిర్మాతలు మనోజ్ పేరును కూడా ట్యాగ్ చేయకపోవడం వెనకాల మతలబేంటి అనే విషయం తెలియాల్సి ఉంది. ఈ సినిమా నుంచి మనోజ్ ఏమైనా తప్పుకున్నాడా, నిహారికా హీరోయినా లేక ప్రధాన పాత్ర చేస్తుందా, అనే చాలా విషయాలపై క్లారిటీ రావాల్సి ఉంది. పాన్ ఇండియాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని త్వరలో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయడానికి చిత్ర నిర్మాతలు విశాల్ బెజవాడ, సూర్య బెజవాడ సన్నాహాలు చేస్తున్నారు.

# కొత్తవాళ్లతో 'రాచరికం'

**చిల్ బ్రోస్ ఎంటర్‌టైన్‌మెంట్** బ్యానర్‌పై ఈశ్వర్ నిర్మిస్తున్న చిత్రం రాచరికం'.. విజయ్ శంకర్ హీరోగా, అప్సరా రాణి హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ మూవీకి సురేష్ లంకలపల్లి కథ, కథనాన్ని అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత రాజ్ కందుకూరి క్లాప్ కొట్టగా.. నిర్మాత డీఎస్ రావు కెమెరా స్విస్ ఆన్ చేశారు. అనంతరం నిర్మాత ఈశ్వర్ స్క్రిప్ట్‌ను అందజేశారు. ఈ చిత్రానికి వెంగి సంగీతాన్ని అందిస్తుండగా, కెమెరా మెన్ గా ఆర్య సాయి కృష్ణ, జేపీ ఎడిటర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దర్శకుడు సురేష్ లంకలపల్లి మాట్లాడుతూ.. 'చిల్ బ్రోస్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ మీద రాచరికం అనే సినిమాను తీస్తున్నాము. ఈ మూవీ గ్లింప్స్ ప్రస్తుతం మంచి రెస్పాన్స్ దక్కించుకుందని,. గ్లింప్స్‌లో వెంగి ఇచ్చిన మ్యూజిక్ బాగుంది.



